క్లుప్తంగా

పోడు భూములకు పట్టాల పంపిణీ



నిజాంసాగర్: మండలంలోని గిర్నితండా గ్రామ పంచాయతీలో గురువారం తహసీల్దార్ నారాయణ పోడుభూములకు సంబంధించిన పట్టాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు..



సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో గురువారం రైతులకు రిలయన్స్ సౌజన్యంతో విత్తనాలను విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో సీఈవో కడెం భైరయ్య, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి వినాయక్, విండో డైరెక్టర్ భాస్కర్, సిబ్బంది లింగమూర్తి, భైరేష్ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీలుగా గుర్తించాలి



కామారెడ్డి అర్బన్: రజకులను ఎస్సీలుగా గుర్తించాలని చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం కామారెడ్డిలో వివిధ రజక సంఘాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. దేశంలోని 18 రాష్ట్రాల్లో రజకులను ఎస్సీలుగా గుర్తించారని గుర్తు చేశారు. కామారెడ్డిలో జిల్లా రజక సంఘ భవనం కోసం ఎకరం స్థలంతో పాటు రూ. కోటి కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మిరుదొడ్డి రాజయ్య, సంగయ్య, సాయిలు, స్వామి, దేవయ్య, సంజీవులు, రాజయ్య, సాయిలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవన పనులు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులకు కమిషనర్ జగ్జీవన్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు. రూ. 10 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఈటలను కలిసిన బీజేపీ నేతలు



బాన్సువాడ: బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఈటెల రాజేందర్‌ను గురువారం బాన్సువాడ బీజేపీ నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిమల్ లక్ష్మీనారాయణ, నాయకులు చీదరి సాయిలు, గుడుగుట్ల శ్రీనివాస్, కొత్తకొండ భాస్కర్, కోనాల గంగారెడ్డి తదితరులు ఈటలను కలిసిన వారిలో ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



రాజంపేట: మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మాణాలు చేపట్టిన శేర్‌శంకర్ తండా, కొండాపూర్ , శివాయిపల్లి ప్రాథమిక పాఠశాలలను డీఈవో రాజు గురువారం తనిఖీ చేశారు. అదే విధంగా రీడింగ్ ప్రోగ్రాం ఈ నెల 31 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో శ్రీపతి, ఎంఈఓ రామస్వామి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

టీచర్లను నియమించాలి

బిచ్కుంద: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్‌లో ఖాళీగా ఉన్న స్థానాల్లో టీచర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో రాములు నాయక్‌ను వినతి పత్రం అందించారు.

108కు ఫోన్ చేస్తే రాదంతే!

- రామారెడ్డి మండలానికి వాహనం కేటాయించక పోవడంతో సమస్య
- బాధితులను ఆదుకునేందుకు సమీప మండలాల వాహనాలే దిక్కు
- అక్కడ 108 వాహనాలు బిజీగా ఉంటే ప్రైవేట్ అంబులెన్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి
- సకాలంలో వైద్య చికిత్సలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు



రామారెడ్డి: ఆపదలో ఉన్న వాళ్లు 108 నంబర్‌కు ఫోన్ చేస్తే సకాలంలో వాహనం వచ్చే పరిస్థితి లేదు. రామారెడ్డి మండలంలో ఎక్కువగా మారుమూల పల్లెలు, తండాలు ఉండడంతో డెలివరీ కేసులకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో 108 ఎక్కువగా సంప్రదిస్తుంటారు. 2016 అక్టోబర్ 11న మండల కేంద్రంగా ఏర్పాటైన రామారెడ్డికి 108 కేటాయించక పోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలో ప్రమాదం జరిగినప్పుడు, లేదా అత్యవసర పరిస్థితుల్లో బాధితులు 108కు ఫోన్ చేస్తే సమీపంలో ఉన్న సదాశివనగర్ లేదా కామారెడ్డి లేదా మాచారెడ్డి మండలాల నుంచి 108 వాహనాలు రావాల్సిన పరిస్థితి. ఆయా మండలాల్లో 108 వాహనాలు బిజీగా ఉంటే తప్పని పరిస్థితుల్లో బాధితులు ప్రైవేట్ వాహనాలను సంప్రదిస్తున్నారు. 108 రావడం ఆలస్యం కావడం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతోంది. 108 వాహనంలో డెలివరీ కిట్లతో పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స కోసం అవసరమైన పరికరాలు, మందులు ఉండటం వల్ల బాధితులకు కొంతవరకు ఉపశమనం కల్గే అవకాశం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం రామారెడ్డి మండలంలో 35 వేలకు పైగా జనాభా ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు 60 వేలకు చేరుకుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని మండలానికి 108 వాహనం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సేవలు విస్తృత పరచాలి



మండలంలో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని సేవలు మరింత విస్తృత పరిచేందుకు వీలుగా రామారెడ్డి మండలానికి ప్రత్యేకంగా 108 వాహనం కేటాయించాలి.

– సర్పాగౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రామారెడ్డి

108 వాహనం కేటాయించాలి



రామారెడ్డి మండలానికి ప్రత్యేకంగా 108 వాహనం కేటాయించాలి. అత్యవసర పరిస్థితుల్లో ప్రస్తుతం కామారెడ్డి, మాచారెడ్డి, సదాశివనగర్ మండలాల నుంచి 108 వాహనాలు పంపుతున్నారు. ఒక్కోసారి అక్కడి నుంచి వాహనాలు వచ్చే పరిస్థితి లేనప్పుడు బాధితులు ఇబ్బంది పడుతున్నారు.

– బాన్సీ, రాజమ్మతండా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

బిచ్కుంద: మండల కేంద్రానికి చెందిన కర్రోల రుక్మిణికి ఎమ్మెల్యే హన్మంత్ సింధే గురువారం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని తెలిపారు. అనంతరం సితరాంపల్లిలో మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పోశబోయి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట ఎంపీపీ అశోక్, ఏఎంసీ చైర్మన్ నాథ్‌నాథ్ పటేల్, బీఆర్‌ఎస్ నాయకులు వెంటక్‌రావు, నాల్చర్ రాజు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని క్రిష్ణాజివాడికి చెందిన శేర్‌బద్దం తిరుపతిరెడ్డికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్ జంగంభూషణం, రైతుబంధు మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు గోపాల్ రావు, రాజిరెడ్డి, నారాయణరావు పంపిణీ చేశారు.



ఎల్లారెడ్డిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మరు

ఎల్లారెడ్డి: కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామని ప్రజలకు మభ్య పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జలందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో చేర్పించాలి

సదాశివనగర్: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులను చేర్పించాలని ఎంపీపీ గైని అనసూయ సూచించారు. గురువారం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలోని 60 మంది విద్యార్థులకు దుప్పట్లు, నోట్ పుస్తకాలు, ట్రంక్ బాక్స్‌లను పంపిణీ చేశారు. హాస్టళ్ల కోసం ప్రభుత్వ లక్షలు ఖర్చు చేస్తోందన్నారు. సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు నివాళి



కామారెడ్డిలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



బాన్సువాడలో..

కామారెడ్డి అర్బన్: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.బాగయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మార్పీస్ నాయకులు బస్వ సాయిలు, వై.రంజిత్, వై.భరత్, పోతారం ప్రసాద్, లక్కిరాజు, గురజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ: దళిత హక్కుల పోరాట సమితి, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మోచీ గణేష్ బాబు, బంగారు రవి, అయ్యాల సంతోష్, రాములు, గోపాల్, మంజురు, సాయిలు, కంతిపోశీరం, మారుశెట్టి హన్మండ్లు, శ్రీకాంత్, అశోక్, రమేష్, మహేష్, సాయిలు పాల్గొన్నారు.

నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న ఎంపీపీ బాలమణి

బీబీపేట: మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుంచి ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, శేరిబీబీపేట, తుజాల్‌పూర్, బీబీపేట గ్రామాల వ్యవసాయ భూములకు గురువారం ఎంపీపీ బాలమణి తూము నుంచి నీటిని విడుదల చేశారు. గత మండల సర్వసభ్య సమావేశంలో నీటి విడుదలకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. రైతులు నార్లు పోసుకునేందుకు వీలుగా నీటిని విడుదల చేసినట్లు ఎంపీపీ బాలమణి తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



లింగంపేట: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 16 నుంచి 31వ తేదీ వరకు చేపట్టనున్న సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని నల్లమడుగులో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేశ్, శ్రీనివాస్, కృష్ణమోహన్, రవిబాబు, రామారావు, దశరథ్, సంజీవ్, విశాల, సువర్ణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కామారెడ్డి రూరల్: ప్రతి ఒక్కరు ఇంటికి ఐదు మొక్కల చొప్పున నాటి సంరక్షించాలని ఇన్‌చార్జీ ఎంపీపీ ఉరుదొండ నరేష్ కోరారు. గురువారం మండలంలోని క్యాసంపల్లి, క్యాసంపల్లి తండా, రాఘవపూర్ గ్రామాల్లోని 9వ విడత హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న కామారెడ్డి మండల ఇన్‌చార్జి ఎంపీపీ నరేష్

సదాశివనగర్: మండలంలోని మోడెగాం గ్రామ సర్పంచ్ కుంట తిరుమల, ఉప సర్పంచ్ మాచెర్ల రాజు మొక్కలు పంపిణీ చేశారు.

నాగిరెడ్డిపేట: హరితహారంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో రఘు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు నరేందర్, మమత ఉన్నారు.

రాజంపేట: హరిత హారంతో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేయాలని ఎంపీడీవో బాలకిషన్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏపీవో, టీఏ, జేపీఎస్‌తో సమావేశమై చర్చించారు. సజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గాంధారి: అన్ని గ్రామపంచాయితీల్లో హరిత హారం టార్గెట్‌ను పూర్తి చేయాలని ఎంపీడీవో సతీష్ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పంచాయితీల పరిధిలోని ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయని శుక్రవారం నుంచి మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ అంకిత భావంతో పనిచేసి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, ఇంచార్జ్ ఏపీవో హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకుంటతండాలో మొక్కలు నాటుతున్న ఎంపీవో శ్రీనివాస్

బీజేపీలో చేరిక..



కామారెడ్డి టౌన్: పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ యువకులు గురువారం బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షించి బీజేపీలో చేరినట్లు మహమూద్, షకీల్, యాసీన్, ఆదిల్ తదితరులు వెల్లడించారు.

వ్యాయామం చేయాలి

బాన్సువాడ: యశోద హాస్పిటల్ సహకారంతో స్థానిక విద్యుత్ డివిజన్ ఆఫీసులో ఉద్యోగులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె జబ్బులు రాకుండా రోజూ వ్యాయామం చేయాలని డాక్టర్లు సూచించారు. ట్రాన్స్‌కో డీఈ కామేశ్వర్‌రావు, ఏడీఈలు శ్రీనివాస్, రామకృష్ణ, ఏఈ నాందేవ్, యశోద ఆస్పత్రి డాక్టర్లు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలను అమలు చేయాలి

కామారెడ్డి టౌన్: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని గురువారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో ఎస్.రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి, కార్మికులు రాజమణి, లక్ష్మి, దుర్గయ్య, రాజయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ భద్రత కల్పించాలి



భిక్కనూరులో ఆందోళన చేస్తున్న కార్మికులు

ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మె కొనసాగిస్తామని పంచాయతీ కార్మికులు వెల్లడించారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పలు మండల కేంద్రాల్లో గురువారం నుంచి కార్మికులు సమ్మె చేపట్టారు.

– దోమకొండ/నిజాంసాగర్/మద్నూర్/భిక్కనూరు/రాజంపేట



దోమకొండలో..



నిజాంసాగర్‌లో..

కాంగ్రెస్‌కు పూర్వవైభవం



కాంగ్రెస్‌లో చేరిన భిక్కనూరు గ్రామస్తులు



కుప్రియాల్‌లో మదన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో..

భిక్కనూరు: కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తోందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ పేర్కొన్నారు. గురువారం భిక్కనూరు, భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు లింగారెడ్డి మండలాధ్యక్షుడు బీంరెడ్డి పాల్గొన్నారు.

బాన్సువాడ: కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మంత్రి గణేష్, మాసాని శేఖర్‌రెడ్డిలు అన్నారు. వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు.

నిజాంసాగర్: కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు దొందు దొందేనని మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం విమర్శించారు. గురువారం మండలంలోని మాగి, ఒడ్డేపల్లి, జక్కాపూర్, మల్లూర్‌తాండ, మల్లూర్ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. నాయకులు రవీందర్ రెడ్డి, ప్రజా పండరి, మనోజ్, లోక్యానాయక్, అరవింద్, రాజారాం పాల్గొన్నారు.



మోతె గ్రామంలో..

సదాశివనగర్: పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో కుప్రియాల్ పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణంలో ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

లింగంపేట: మోతె గ్రామానికి చెందిన పలువురు గురువారం పీసీసీ ప్రధాన కార్యదర్శి ఒడ్డెపల్లి శుభాష్‌రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ తదితరుల ఆధ్వర్యంలో ఆవుల నిర్సింలు, సాయిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆధ్యాత్మికం

- పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సహకారం



బాన్సువాడ రూరల్: బోర్లం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బోర్లం గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు, ముదిరాజ్ కులస్తులు స్పీకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌ను వారు సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శ్రావణీ దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- ఘనంగా బోనాల పండుగ



నాగిరెడ్డిపేట: మండలంలోని లింగంపల్లికలాన్‌లో పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.

సంక్షిప్తం

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

నస్రుల్లాబాద్: బీర్కూర్‌లోని మహాత్మ జ్యోతిబా పులే పాఠశాలలో ఎంపీపీ రఘు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో భాను ప్రసాద్, ఎంపీటీసీ సందీప్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

బాన్సువాడ రూరల్: బోర్లం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ పట్లోళ్ళ శ్రావణి హెచ్‌ఎం విజయ్‌కుమార్‌తో కలిసి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు.

శతాధిక వృద్ధురాలి మృతి

రాజంపేట: కొండాపూర్ గ్రామంలో గరువారం శతాధిక వృద్ధురాలు శంకర్‌గారి పోషవ్వ (105) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

మినీ కల్యాణ మండపానికి భూమి పూజ

మాచారెడ్డి: మండలంలోని లక్ష్మీ రావులపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మినీ కళ్యాణ మండపానికి బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు.

సీపీఎస్ రద్దు చేయాలి

కామారెడ్డి టౌన్: సీపీఎస్ రద్దు చేయాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ అనిల్‌కుమార్ తెలిపారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

భిక్కనూరు: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని కామారెడ్డి ఏడీఏ అపర్ణ వ్యాపారులకు సూచించారు. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని ఏవో రాధతో కలిసి ఆమె తనిఖీ చేశారు.

పారిశుధ్యాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

నాగిరెడ్డిపేట: వర్షాకాలం ప్రారంభమైనందు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

బీబీపేట: మండలంలోని తుజాల్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ వస్తువుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజు, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

గ్రామ సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్: మండలంలోని పద్మాజివాడి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిగా ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా శాంత, కార్యదర్శిగా తబుసం, సహాయకార్యదర్శిగా జబేరియా, కోశాధికారిగా భవానిలను ఎన్నుకున్నారు. అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిగా కట్ట పెద్ద సాయవ్వ, ఉపాధ్యక్షురాలిగా పణంగారి దీప, కార్యదర్శిగా ధర్మాజీ శ్యామల, సహాయకార్యదర్శిగా శేనంగారి లక్ష్మి, కోషాధికారిగా కట్ట చంద్రకళలను ఎన్నుకున్నారు.